


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శనివారం 10 మే 2025 పేజీలు 8


# అధికారులు లేరు.. ప్రభుత్వ అనుమతులు లేవు..!

## - జడ్చర్లలో ఇష్టాను సారంగా అక్రమ నిర్మాణాలు
## - తుతు మంత్రంగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్న అధికారులు



**జడ్చర్ల అర్బన్, మేజర్‌న్యూస్ :** జడ్చర్ల మున్సిపాలిటీలో అవినీతి తారస్థాయికి చేరిందని పట్టణ ప్రజలు ఆరోపిసున్నారు. జేబులో డబ్బులు ఉంటే చాలు అధికారుల, పాలకుల చేతులు తడిపితే చాలు ఏమైనా చేసుకోవచ్చు అనే విధంగా అక్రమార్కులు వ్యవహరిస్తు న్నారు. ఎలాంటి అనుమతులు లేకుండానే ఏకంగా రెండు మూడు అంతస్తులు నిర్మిస్తున్నారంటే అవినీతి ఏస్థాయిలో ఉంటుందో వేరేగా చెప్పనక్కర్లేదు. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో సెల్లార్ నిర్మాణాలు, ఐదు అంతస్తుల నిర్మాణాలు చేపట్టాలంటే అనుమతులు మున్సిపల్ కమిషనర్ కార్యాలయం నుంచి తీసుకోవలసి ఉంటుంది. కానీ ఇక్కడ మాత్రం అలాంటి నిబంధనలు ఏవీ పనిచేయవు అనే చెప్పాలి. పట్టణంలోని 11వ వార్డులో గల చర్చి సమీపంలో అనుమతులు లేకుండానే ఏకంగా మూడంతస్తుల భవన నిర్మాణంతో పాటు సెల్లార్ నిర్మించి జాతీయ రహదారి అధికారులు వేసిన ఫుట్పాత్ పైనే మెట్లు నిర్మించారంటే వీరి వెనకాల ఎవరు ఉన్నారనే అనుమానాలు కలగక మానవు.

మిగతా 2లో

**త్వరలోనే అనుమతులు లేని నిర్మాణాలను కూల్చివేస్తాం..**



ఇటీవల పట్టణంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్మిస్తున్న ఇంటి యజమానులకు నోటీసులు ఇచ్చాం. జిల్లా అధికారాలతో కూడా చర్చించి వారి అనతులతో త్వరలోనే అక్రమ నిర్మాణాలను కూల్చివేయడం జరుగుతుంది. ప్రజలు కూడా ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇంటి నిర్మాణాలు చేయడం చేయడం కానీ, అనుమతి కోసం ఇచ్చిన ప్లాన్ ప్రకారం కాకుండా నిర్మాణాలు చేపట్టారాదు. నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

**- కమిషనర్ లక్ష్మారెడ్డి**

# అనుమతులు లేకుండా ఇల్లు నిర్మించే వారికి నోటీసులు జారీ చేయాలి

## - జిల్లాస్థాయి లేఅవుట్ కమిటీ సమావేశంలో కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** అనుమతులు లేకుండా ఇళ్ల నిర్మాణాలు చేసిన వారికి నోటీసులు జారి చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి లే అవుట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రాఫ్ట్ లే అవుట్ ఆమోదం పొంది ఫైనల్ లే అవుట్ ఆమోదం కొరకు వచ్చిన దరఖాస్తులను కమిటీ సభ్యులు పరిశీలించారు. లే అవుట్‌లలో నిబంధనలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించిన (2) లేఅవుట్లను కమిటీ షరతులతో కూడిన ఆమోదం తెలిపింది. మౌలిక సదుపాయాలు అసంపూర్తిగా ఉన్న వాటిని కమిటీ పక్కకు పెట్టడం జరిగింది. ఈరోజు కమిటీ ముందుకు మొత్తం (7) లేఅవుట్లు కమిటీ ముందుకు వచ్చాయి. నిబంధనల ప్రకారం అన్ని మౌలిక

మిగతా 2లో

# 150 పడకల ఆసుపత్రి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి





**మక్తల్ మేజర్ న్యూస్:** పట్టణ కేంద్రంలో 50 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న 150 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులను శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి పరిశీలించారు. పట్టణ శివారులోని పంప్ హౌస్ వద్ద జరుగుతున్న ఆసుపత్రి నిర్మాణ పనులను ఏఈ సాయి, కాంట్రాక్టర్ రామకృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ఆసుపత్రి భవన నిర్మాణ నమూనాను పరిశీలించి నిర్మాణపనులు ఎప్పటిలోగా పూర్తవుతాయి. వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పనులను త్వరిత గతిన చేపట్టి నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని సూచించారు. పనుల్లో నాణ్యత పాటించాలన్నారు. నిర్ణీత సమయంలోగా నిర్మాణ పనులను

మిగతా 2లో

# నిజాలాపూర్, మహమ్మద్ హుస్సేన్‌పల్లిలో రెవెన్యూ సదస్సులు

## - పాల్గొన్న కలెక్టర్ విజయేందిర బోయి



**పాలమూరు మేజర్‌న్యూస్:** భూభారతి పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులలో భాగంగా శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా మూసా పేట్ మండలం నిజాలా పూర్, మహమ్మద్ హుస్సేన్ పల్లి గ్రామాలలో గ్రామ పంచాయతీ కార్యాలయంల ఆవరణలో నిర్వహించిన సదస్సులలో కలెక్టర్ విజయేందిర పాల్గొన్నారు. సదస్సుకు హాజరైన రైతులతో భేటీ అయ్యి, వారు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, దరఖాస్తుల స్వీకరణ కౌంటర్ వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలన జరిపి, అధికారులకు సూచనలు చేశారు. ఒకే దరఖాస్తులో రైతులు రెండు, మూడు రకాల భూ సమస్యలను పేర్కొనే సమయంలో వాటిని క్షుణ్ణంగా పరిశీలిస్తూ, ఆన్లైన్ లో జాగ్రత్తగా ఎంట్రీ చేయాలని అన్నారు. వివరాల నమోదులో తప్పిదాలకు ఆస్కారం కల్పించకూడదని, ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత రెవెన్యూ అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని డేటా ఎంట్రీ ఆపరేటర్లకు హితవు పలికారు. దరఖాస్తుల పరిశీలన ఆన్లైన్ నమోదు ప్రక్రియలపై పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. భూ రికార్డులలోని వివరాలను పక్కాగా సేకరిస్తూ, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం అమలులోకి తెచ్చిందని అన్నారు. ప్రస్తుతం పైలెట్ ప్రాతిపదికన మూసా పేట్ మండలంలోని ఆయా గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల సందర్భంగా వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్ణీత గడువు లోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. భూ రికార్డులలో పేరు తప్పుగా ఉండడం, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావంలో మార్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్–బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర వాటికి సంబంధించిన దరఖాస్తులు స్వీకరించి భూభారతి చట్టంలో పొందుపర్చిన మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించేలా రెవెన్యూ బృందాలకు మార్గనిర్దేశం చేశామని కలెక్టర్ తెలిపారు. పైలట్ ప్రాజెక్టు కింద మూసా పేట్ మండలంలో రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించిన మీదట, జిల్లాలోని మిగితా మండలాల్లో రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తామని అన్నారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకుని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సదస్సులలో తహశీల్దార్ రాజు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారులు లేరు.. ప్రభుత్వ అనుమతులు లేవు..!

(మొదటిపేజీ తరువాయి)

అలాగే గౌరీశంకర్ కాలని 4వ వార్డులో ఎలాంటి అనుమతులు లేకుండా వ్యవసాయ పొలంలో ఏకంగా వెయ్యి గజాల్లో నిర్మాణాలు చేశారంటే మున్సిపల్ టిపిపిఓ, కమిషనర్‌లతో పాటు పాలకుల వాటా ఎంతోకొంత మట్టి ఉంటుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే జడ్చర్ల మున్సిపాలిటీ కార్యాలయంలో అవినీతి అంత ఇంత కాదు అని కొందరు వాపోతున్నారు. పట్టణంలో అక్రమ నిర్మాణాలను ఆపాల్సిన అధికారులు, అనుమతులు చూడాల్సిన వారు అమ్యామ్యలకు ఆశ పడడంతో ఆక్రమణ దారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి.

**తు తు మంత్రంగా నోటీసులు :** పట్టణంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణదారులకు మున్సిపల్ అధికారాలు నామ మాత్రంగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. నోటీసులు ఇచ్చి నెలలు గడుస్తుండడంతో పాటు టౌన్ ప్లానింగ్ అధికారి కనీసం అటువైపు తిరిగి చూడకపోవడంతో అనేక అనుమానాలు కలుగుతున్నాయి. అధికారులు నోటీసులు ఇస్తూనే ఉంటారు మన పని మనం చేసుకుందాం అనే ధోరణిలో అక్రమార్కులు వ్యవహరిస్తున్నారు. ఇదేమని అడిగేందుకు వెళ్తే పలువురు రాజకీయ నాయకులు కలుగ చేసుకొని పనులు చేయిస్తున్నట్లు తెలుస్తుంది.

## అనుమతులు లేకుండా ఇల్లు నిర్మించే వారికి నోటీసులు జారీ చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

వసతులు ఉంటేనే కమిటీ ద్వారా ఆమోదం పొందుతుందని తెలిపారు. లే అవుట్ ఆన్లైన్ లో దరఖాస్తు కాగానే సంబంధిత రోడ్లు భవనాల శాఖ, ఇరిగేషన్, మున్సిపల్, విద్యుత్, రెవెన్యూ శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో వెళ్లి పరిశీలించాలని ఆదేశించారు. ప్రతి శాఖకు చెక్ లిస్ట్ ఉంటుందని, చెక్ లిస్ట్ ప్రకారం చూసుకొని అన్ని నిబంధనలు సరిగ్గా ఉంటే జిల్లా కమిటీకి సిఫారసు చేయాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఇరిగేషన్ ఇంజనీర్లు, డి. ఈ ఆర్ అండ్ బి, మున్సిపల్ కమిషనర్లు, టి. పి. ఒ లు, లే అవుట్ యజమానులు, ప్లానర్ లు తదితరులు పాల్గొన్నారు.

## 150 పడకల ఆసుపత్రి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

(మొదటిపేజీ తరువాయి)

పూర్తి చేసి వైద్య సేవలు అందించేందుకు అందుబాటులోకి తీసుకురావలసిందిగా అధికారులను కాంట్రాక్టర్‌ను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశించారు. ఎమ్మెల్యే వెంబడి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి.గణేష్ కుమార్, డైరెక్టర్లు పసుల రంజిత్ రెడ్డి, సాలంబిన్ ఉమర్ బస్రవి, అంజి, కాంగ్రెస్ నాయకులు కట్ట సురేష్ కుమార్, కోళ్ల వెంకటేష్, బోయ రవికుమార్, కావలి తాయప్ప, బోయ వెంకటేష్, కట్ట వెంకటేష్, సివిఎన్.మూర్తి, వాకిటి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య..



**వెల్దండ. మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన పోలేమోని చిట్టయ్య ( 60) అనే వ్యక్తి గ్రామ సమీపంలోని వడ్డోని రాళ్లలో చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెందిన సంఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. వెల్దండ ఎస్సై కురుమూర్తి తెలిపిన వివరాల ప్రకారం. వడ్డోని రాళ్ళలో ఓ చెట్టుకు ఓ వ్యక్తి ఉరి వేసుకొని మృతి ఉన్నట్లు చుట్టూ పక్కల పొలాలు రైతులు సమాచారం అందించినట్లు ఎస్ఐ కురుమూర్తి తెలిపారు. సమాచారం తెలుసుకోని సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా కొట్ర గ్రామానికి చెందిన పోలేమోని చిట్టయ్య గా గుర్తించమని ఎస్ఐ పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు సంచారం అందించి కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులకు పిలిపించి పోస్టుమార్టం నిర్వహించి మృ తదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేసినట్లు ఎస్సై తెలిపారు. మృతిపై ఆత్మహత్య కేసు నమోదు చేసి విచారణ జరుపుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## తల్లి ఇద్దరు కుమారులు అదృశ్యం

**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** తల్లి ఇద్దరు కుమారులు అదృశ్యమైన సంఘటన మండల పరిధిలోని తీగలపల్లిలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జడ్చర్ల మండలం నాగసాల గ్రామానికి చెందిన ఎల్ల కృష్ణయ్య(40)కు గత 10సంవత్సరాల క్రితం నిమ్మబాయి గడ్డ గ్రామానికి చెందిన శ్రీదేవితో వివాహం జరిగింది.వారికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె కలరు,గత 5సంవత్సరాల నుండి బతుకుదెరువుకై నవాబుపేట్ మండల పరిధిలోని తీగలపల్లి గ్రామంలో ఉంటున్నారు.ఈనెల 7వ,తేదీ రాత్రి భార్యాభర్తలు పిల్లలు కలిసి భోజనం చేసి పడుకున్నామని,ఉదయం 4గంటలకు కృష్ణయ్య లేచి చూడగా భార్య శ్రీదేవి,ఇద్దరు కుమారులు విశ్వ ప్రసాద్(7), అఖిల్(5 )కనిపించలేదని ,చుట్టుపక్కల, బంధువుల దగ్గర వెతికిన ఆచూకీ లభించనందున కృష్ణయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

# పునాస పురుడుకు సిద్ధమైన పుడమి తల్లి

- నైరుతి రుతుపవనాలకై సర్వం సన్నద్ధం
- మండల వ్యాప్తంగా దాదాపు అన్ని గ్రామాల రైతులు భూములన్ని చదును చేశారు
- నైరుతి రుతుపవనాల పైననే రైతన్నల ఆశలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల వ్యాప్తంగా దాదాపు అన్ని గ్రామాలలో రైతన్నలు పునాస(ఖరీఫ్) పంటలను విత్తటానికి భూమిని ఇప్పటికే చదును చేసి పెట్టారు.మండల పరిధిలోని పలు గ్రామాల రైతులు తమకున్న భూమిని ఈమధ్య కురిసిన చిన్నపాటి వర్షాలకు దుక్కులను దున్ని,గుంటుకతో రొప్పి,భూమిలో ఉన్న చెత్తన్నంత తొలగించి, నైరుతి రుతుపవనాలు రావడమే ఆలస్యం అనే విధంగా భూములను తయారు చేశారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని కొందరు రైతులు మాట్లాడుతూ వానాకాలం (పునాస,ఖరీఫ్) పంటలుగా ముఖ్యంగా వరి, మొక్కజొన్న, జొన్న, కంది, సజ్జ, పత్తి, అలసందులు(బొబ్బర్లు) ఆముదం, కూరగాయలు, మొదలైన పంటలు పునాస పంటలగా నాటుతామని, రోహిణి,మృగశిర,ఆరుద్ర కార్తెల్లో పంటలు నాటితే బాగా దిగుబడి వస్తుందని,ఈ పంటలన్నీ నైరుతి రుతుపవనాల పైనని రైతుల ఆశలన్నీ ఉంటాయని అన్నారు.మండల వ్యవసాయ అధికారి కృష్ణ కిషోర్ మాట్లాడుతూ బోరు బావులు,చెరువుల క్రింద కాకుండా,వర్షాధారంపైనే సాగు చేస్తున్న భూమి దాదాపు మండల వ్యాప్తంగా 9వేల ఎకరాల భూమి ఉంటుందని,ఈ భూములలో ఖరీఫ్,రబీ సీజన్లలో పంటలు నాటడానికి అవకాశం ఉంటుందని,80శాతం ఖరీఫ్ సీజన్(జూన్ నుంచి అక్టోబర్) పంటలను పండించటానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఏదేమైనా"భారతీయ వ్యవసాయం రుతుపవనాలపై జూదం లాంటిది అంటారు"రుతుపవనాలు సమయానికి వస్తే,పంటలు బాగా పండుతాయి. రుతుపవనాలు ఆలస్యంగా వస్తే,పంటలు తక్కువ దిగుబడి వస్తుంది,రుతుపవనాలు సరిగా లేకపోతే అన్నదాతలు కష్టాల్లో పడతారు. రుతుపవనాలపైనే రైతుల ఆశలు,జీవితాలు.

## అధునాతన పరికరాలను అన్నదాతలకు అందించి వ్యవసాయ సాగుకు వెన్నుదన్నుగా నిలవాలి

- ఎమ్మెల్యేలు తూడి మేఘా రెడ్డి. కృష్ణమోహన్ రెడ్డి
- పెబ్బేరులో శ్రీరామ ఆగ్రో ఇండస్ట్రీస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యేలు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వ్యవసాయ సాగుకు అధునాతన పరికరాలను అన్నదాతలకు పరిచయం చేసి వ్యవసాయ నికి వెన్నుదన్నుగా నిలవాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. పెబ్బేరు మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీరామ ఆగ్రో ఇండస్ట్రీస్ ను శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, జోగులాంబ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిలు ప్రారంభించారు ఈ ఇండస్ట్రీస్ లో వ్యవసాయ ఉపకారణమైన వరి కోత యంత్రాలు, రోటవేటర్, కల్టివేటర్, డ్రోన్ పిచికారి యంత్రాలు, వరిగడ్డి కట్టలు కట్టే యంత్రాల్ లాంటి అనేక రకాల ఉపకరణాలు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు పేర్కొన్నారు నంద్యాలకు చెందిన కొండారెడ్డి, గద్వాలకు చెందిన దేవేందర్ రెడ్డి, మహబూబ్నగర్ కు చెందిన మహేశ్వర్ రెడ్డి, విజయ భూపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రామేశ్వర్ రెడ్డి లు కలిసి సంయుక్తంగా ఈ ఆగ్రో ఇండస్ట్రీస్ ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు ఈ ఇండస్ట్రీస్లో అన్నదాతలకు కావలసిన అన్ని రకాల యంత్రాలను పనిముట్లను అందుబాటులో ఉంటాయని నియోజకవర్గ పరిధిలోని అన్నదాతలు ఈ ఇండస్ట్రీస్‌ను ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యేలు సూచించారు కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ కురుమూర్తి, నాయకులు సత్యం, వెంకట్రాములు, దయాకర్ రెడ్డి రంజిత్ కుమార్, సురేందర్ గౌడ్, యుగేందర్ రెడ్డి, గంధం రాజశేఖర్, యాపర్ల రాంరెడ్డి, గుమ్మడం వెంకట్రామిరెడ్డి, వేణు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసుల పరిష్కారానికి కృషి



**గద్వాల మేజర్ న్యూస్:** జూన్ నెల 14 న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లో రాజీ కాదగిన వీలైనన్నీ ఎక్కువ కేసుల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్. ప్రేమలత పేర్కొన్నారు. శు క్రవారం గద్వాల కోర్టు ఆవరణలో జాతీయ అదాలత్ నిర్వహణపై పోలీసు అధికారులతో న్యాయమూర్తి సమావేశమయ్యారు. రాణాలు కోర్టుల చుట్టూ కక్షిదారులు తిరగకుండా ఇరు వర్గాలను సమన్వయపరచి క్రిమినల్ కేసుల రాజీ విషయమై వారిలో అవగాహన కలిగించాలన్నారు. రాజీమార్గమే రాజమార్గమని కక్షి దారులు కోర్టుల చుట్టూ తిరిగి డబ్బులు సమయం వృధా కాకుండా రాజీ ద్వారా కేసులు పరిష్కరించేందుకు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ వి.శ్రీనివాస్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎన్.వి.హెచ్ పూజిత, ఏ.పి.పి సంజన, డీఎస్పీ మొగులయ్య, సి.ఐ లు, స్టేషన్ ఎస్.ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షుడికి ఘన సన్మానం..



**మక్తల్ మేజర్ న్యూస్ :** ఊట్కూరు మండల బిజెపి నూతన అధ్యక్షుడిగా నియమితులైన చంద్రశేఖర్ గౌడ్ ను శుక్రవారం పట్టణ కేంద్రంలో బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కర్ని స్వామి, మాజీ ఎంపిటిసి జి.బలరాం రెడ్డి ఆధ్వర్యంలో చంద్రశేఖర్ గౌడ్ ను పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా పనిచేయాలని వారు ఆకాంక్షించారు. ఊట్కూరు జడ్పిటిసి స్థానంతో పాటు మండలంలోని అన్ని ఎంపిటిసిలు, సర్పంచ్ స్థానాలను బిజెపి అభ్యర్థులు గెలుపొందేలా కార్యకర్తలను, నాయకులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని కర్ని స్వామి, బలరాం రెడ్డి, అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జయానంద్ రెడ్డి, రమేష్, నల్లె నరసప్ప, తిమ్మప్ప, బస్వరాజ్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## భూ ఆధార్ కార్డు కొరకు రైతులు దరఖాస్తు చేసుకోవాలి



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** మండలంలోని ప్రతి రైతు ఫార్మా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కే రమేష్ ఒక ప్రకటనలతో తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రీ అనగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రాబోయే కాలంలో రైతులకు ఇచ్చేటువంటి సబ్సిడీ గానీ మరియు రసాయనిక ఎరువుల పైన ఒక రైతు ఎంత తీసుకోవాలో అతని యొక్క భూమినిబట్టి అతనికి రసాయనిక ఎరువులు ఇవ్వడం గాని నిర్దేశించడం కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భూ ఆధార్ ను 11 అంకెలతో ఒక ప్రత్యేకమైన గుర్తింపు కార్డును అందజేస్తుంది కావున మండలంలోని ప్రతి ఒక్క రైతు దీన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుచున్నాను. మండలంలోని ఆయా వ్యవసాయ క్లస్టర్ రైతువేదికల దగ్గర ఏఈఓ లు అందుబాటులో ఉంటారు. రైతులు తమ యొక్క భూమి పాసుబుక్ మరియు ఆధార్ కార్డు అనుసంధారమైన ఫోన్ నెంబర్లు ఇచ్చి నమోదు చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము.

## ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశ వ్యాప్త సమ్మె



**పాలమూరు మేజర్ న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 20న దేశవ్యాప్త సమ్మె జరుగుతుందని సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్ అన్నారు. శుక్రవారం సిఐటియూ జిల్లా కార్యాలయంలో జరిగిన గ్రామపంచాయతీ,మున్సిపల్ రంగాల కార్మికులతో జరిగిన జిల్లా సదస్సులో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సుధాకర్, సిఐటియు నాయకులు కిల్లె గోపాల్ పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను మార్చి 4లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మికులకు తీవ్ర నష్టం చేస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారి కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం పనిచేస్తూ కార్మిక ప్రయోజనాలు విస్మరిస్తుందని విమర్శించారు. కార్మికులు, కర్షకులు, రైతులు,రైతు కూలీలు, ప్రజలు ఒకటై దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. సదస్సు లో మున్సిపల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర నర్సింలు జిల్లా మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు ఆకుల వెంకటేష్, గ్రామపంచాయతీ జిల్లా కార్యదర్శి వెంకటేష్ గౌడ్, సీఐటీయూ సీనియర్ నాయకులు ఖమర్ అలీ, మున్సిపల్ నాయకులు కేశవులు, రాములు, జడ్చర్ల భూత్పూర్, దేవరకద్ర మున్సిపల్ నాయకులు పాల్గొన్నారు.

## పంట మార్పిడి పద్ధతి అవలంబించాలి
## - జిల్లా వ్యవసాయ అధికారి గోవింద నాయక్



**గోపాలపేట మేజర్ న్యూస్ :** రైతులు పంట మార్పిడి పద్ధతిని అవలంబించుని లాభాలు పొందాలని జిల్లా వ్యవసాయం అధికారి గోవింద నాయక్ సూచించారు మండల పరిధిలోని పోలికే పహాడ్ గ్రామంలోని రైతువేదికలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు పంట మార్పిడి విధానం మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలు పండించడం భూసార పరీక్షలు చేయించుకోవడం వంటి వాటిపై అవగాహన కల్పించారు పచ్చి రొట్టె పెంచి కలియ దున్నడం యూరియా డిఏపి వాడకం తగ్గించడం గానుగ వేప ఆకులు వేసుకోవడం పై అవగాహన కల్పించారు వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎం ఆర్ భవ్య శ్రీ మాట్లాడుతూ భూసార పరీక్షలు చేయించుకొని సేంద్రియ ఎరువులు వాడాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారులు శ్రీకాంత్ మండల వ్యవసాయ అధికారి కరుణ శ్రీ సింగిల్ విండో చైర్మన్ లోడే రఘు సింగిల్ విండో వైస్ చైర్మన్ గువ్వల రాములు ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలారెడ్డి రెడ్డి కళాశాల విద్యార్థులు రైతులు తదితరులు ఉన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం పిటిఎం



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** ముందస్తు ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా ఈ రోజు ఉప్పునుంతలలో బాలుర ప్రాథమిక పాఠశాల ఉప్పునుంతల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు అధ్యక్షతన విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం (పి.టి.ఎం) నిర్వహించడం జరిగింది. ఈసమావేశంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వెంకటేష్, చందన, సంగీతలు మాట్లాడుతూ మన ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీషు మీడియంలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, బట్టి విధానంలో కాకుండా బోధనోపకరణాలతో కృత్యాధార పద్ధతిలో అర్థవంతమైన బోధన చేస్తున్నామని, గురుకుల పాఠశాలల ప్రవేశాల కోసం ప్రత్యేక తరగతులు, స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ విద్య, డిజిటల్ తరగతులు వంటి వినూత్న పద్ధతుల్లో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఒత్తిడి లేకుండా స్వేచ్ఛ పూరిత, అహ్లాదకరమైన వాతావరణంలో ఆటపాటలతో చదువును అందిస్తున్నామని వివరించారు. ఈ సంవత్సరం ఎనిమిది మంది విద్యార్థులు గురుకుల సీట్లు సాధించారని, గత ఏడు సంవత్సరాల్లో మొత్తం 49 మంది మన పాఠశాల నుంచి గురుకుల పాఠశాలలకు ఎంపికయ్యారని తెలియజేశారు. అదేవిధంగా ప్రభుత్వం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్ లు, నోటు పుస్తకాలు, రెండు జతల ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనాన్ని ఉచితంగా అందిస్తున్నదని వివరించారు. పాఠశాలలో విశాల తరగతి గదుల్లో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కాబట్టి మన గ్రామంలోని బడి ఈడు పిల్లలు అందరినీ మన ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని పిల్లల తల్లిదండ్రులను కోరారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన గ్రామ పెద్దలు, మండల నాయకులు అనంత రెడ్డి గారు మాట్లాడుతూ విషయ నిపుణులైన, సుదీర్ఘ అనుభవం కలిగిన ఉపాధ్యాయ బృందం అంకితభావంతో పనిచేసి గురుకుల సీట్లు సాధిస్తూ, ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని, ఈ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నారు కాబట్టే ఉపాధ్యాయులుగా పని చేస్తున్న గాజుల వెంకటేష్ తన కుమారున్ని కూడా ఇదే పాఠశాలలో చదివించడం అందరికీ ఆదర్శమని, విద్య ద్వారానే జీవన ప్రమాణాలు మెరుగు పడుతాయని, గౌరవం లభిస్తుంది కాబట్టి మన గ్రామంలోని ప్రజలు అందరు కూడా వారి పిల్లలను మన ప్రభుత్వ బడిలోనే చేర్పించి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు కట్టా అనంత రెడ్డి, మాజీ ఎం.పి.టి.సి పొత్కుల రామ్ చంద్రయ్య సైదమ్మ గారు, సింగిల్ విండో డైరెక్టర్ ఆలూరి శ్రీనివాసులు గారు, బిసి నాయకులు తిరుపతయ్య గౌడ్ గారు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ , మరియు ,తుర్కపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అమ్రాబాద్ మండల కేంద్రంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల పథకంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగిందని ఇందులో భాగంగా ప్రతి మండల కేంద్రంలో ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టడం జరిగిందని,అందులో భాగంగానే తుర్కపల్లి గ్రామానికి మొదటి విడతలో 40 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం జరిగిందని,ఇందులో భాగంగా మొదటి విడతలోనే 34 ఇండ్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. మిగతా వారికి రెండో విడతలో ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు ఎంపిక చేయడం జరుగుతుందని అందులో భాగంగా తుర్కపల్లి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రము ఇచ్చింది వాస్తవమని లబ్ధిదారులు అక్కడ ఉన్న బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై మాది బిఆర్ఎస్ పార్టీ అయినా మాకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వకపోయినా మేము ఆ పార్టీలోనే ఉంటామని,స్థానిక మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు వెంటే ఉంటామని అనే మాట మాట్లాడడం జరిగిందని, వారు ఆ మాట మాట్లాడిన రెండో విడతలో ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా బాధితులను ఎంపిక చేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ పై బురదజల్లే కార్యక్రమం చేస్తున్నారని,కావున ఇలాంటి అర్థం పర్థం లేని ఆరోపణలు మానుకోవాలని ప్రజా పాలనలో భాగంగా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని లక్ష్యంతో మా పార్టీ పనిచేస్తుందని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు హరి నారాయణ గౌడ్, యూత్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కుందా మల్లికార్జున్, సింగిల్ విండో డైరెక్టర్ కృష్ణయ్య గౌడ్, సీనియర్ నాయకులు మనోహర్, నిరంజన్, తుర్కపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు పంబలి వెంకటేష్, పాండు,ప్రశాంత్ ,శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## రైతులు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేయించుకోవాలి : మండల వ్యవసాయ అధికారి అనిల్



**లింగాల, మేజర్ న్యూస్ :** వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో కీలకం అయినటువంటి ప్రత్యేక రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యకు సంబంధించిన నమోదు ప్రక్రియ మండలంలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్నదని రైతులు వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి అనిల్ తెలిపారు. గురువారం సురాపూర్ క్లస్టర్ లో మగ్దుంపూర్ శివారులో గల రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీ నీ వ్యవసాయ విస్తరణ అధికారి భరత్ కుమార్ ఆన్లైన్లో నమోదు చేశారు. భూమి ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా ఈ ప్రత్యేక రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యకు సంబంధించిన వివరాలను వ్యవసాయ శాఖకు అందించాలని చెప్పారు. ఈ క్రమంలో తమ పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు నెంబరు, ఆధార్ కార్డుకు జత చేసినటువంటి మొబైల్ ఫోన్ నెంబరు అందజేయాల్సి ఉంటుందన్నారు. ఈ మొబైల్ నెంబర్ కు మూడు ఓటిపిలు రావడం జరుగుతుందని, ఈ వివరాలను వ్యవసాయ విస్తీర్ణాధికారికి అందించినట్లయితే 11 అంకెలతో కూడినటువంటి రైతు విశిష్ట సంఖ్య అందజేయబడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతుల కోసం చేపట్టేటువంటి వివిధ సంక్షేమ పథకాల్లో అమలులో పారదర్శకంగా ఉండడానికి ఈ విశిష్ట సంఖ్య ఎంతో కీలకం కానుందని అన్నారు. రైతులు తప్పనిసరిగా ఈ రైతు విశిష్ట సంఖ్యను పొందడానికి పైన పేర్కొన్నటువంటి వివరాలను క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్న వివిధ క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులకు అందజేయాలని తెలిపారు ఈ విశిష్ట సంఖ్య కేవలం కేంద్ర ప్రభుత్వం చేపట్టేటువంటి సంక్షేమ పథకాలకు మాత్రమే ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యంగా పీఎం కిసాన్ సమ్మన్ నిధి, ఫసల్ బీమా యోజన రాష్ట్రీయ కిసాన్ వికాస్ యోజన వంటి పథకాల అమలులో ఈ విశిష్ట సంఖ్య తప్పనిసరిగా అవసరం ముఖ్యంగా వచ్చే 20 విడత పీఎం కిసాన్ సమ్మన్ నిధి నిధులు విడుదల కావాలంటే ఈ 11 సంఖ్యల రైతు విశిష్ట సంఖ్య తప్పనిసరి కాబట్టి ఈ అవకాశాన్ని సద్వినియోగం పంచుకోవాలని సూచించారు సూచించారు.

# క్రీడాకారులను సన్మానించిన జిల్లా సైక్లింగ్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం




**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి. మల్లారెడ్డి, బి. విజయ కాంతారావు ఆదేశాల మేరకు, జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పిఈటి బి.గోపాలం ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని సాయి జ్యోతి పాఠశాల ప్లే గ్రౌండ్ లో నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో పాల్గొంటున్న 60 మంది బాలబాలికలు ,రాష్ట్రస్థాయి మౌంటెన్ సైకిలింగ్ 10 కి మీ పోటీలలో గోల్డ్ మెడల్, సౌత్ జోన్ జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీలలో సిల్వర్ మెడల్ సాధించిన నర్వ మండలం రాయికోడ్ గ్రామానికి చెందిన పేద విద్యార్థిని టి. అనూషను శుక్రవారం జిల్లా సైకలింగ్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం, జిల్లా షూటింగ్ బాల్ ప్రధాన కార్యదర్శి ఎస్ .రమేష్ కుమార్, వాలీబాల్ కోచ్, నీలి రాఘవేందర్ ,వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో పాల్గొంటున్న 60 మంది బాలబాలికలను శాలువా, మెడల్, మెమొంటో, ప్రశంసా పత్రము అందజేసి ఘనంగా సన్మానించి ,అభినందించారు. ఈ సందర్భంగా సైకిలింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం మాట్లాడుతూ ఈ ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో పాల్గొంటున్న బాలబాలికలు క్రీడలలో మెరుగైన శిక్షణ పొంది, రాష్ట్రస్థాయి జాతీయస్థాయి క్రీడలలో రాణించాలని, గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్ సాధించిన టి.అనూషను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అన్నారు. క్రీడాకారులకు క్రీడా రంగానికి పూర్తి సహకారం అందిస్తానని బి గోపాలం తెలిపారు.

## బడిబాట కరపత్రాలను ఆవిష్కరించిన ఎంఈఓ సురేష్



**మల్దకల్ మేజర్‌న్యూస్:** 2025-26 విద్యా సంవత్సరం పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాలు పెంచే కార్యక్రమంలో భాగంగా స్కూల్ ఎడ్యుకేషన్ సెక్రెటరీ, జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు బడిబాట కరపత్రాలను శుక్రవారం మల్దకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ జి సురేష్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలోని జన సమీకరణ గల ప్రాంతాలలో పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులచే సమావేశం నిర్వహించి ఆగ్రామంలో గల అందరి విద్యార్థులను పాఠశాలల్లో నమోదయ్యేలా చూడాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భాస్కర్,జాకీర్ హుస్సేన్, గీత, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగ్ ఆఫీసర్ల రక్తదాన శిబిరంలో 50 యూనిట్ల రక్తం సేకరణ-మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ ఆర్ రఘు




**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్** : అంతర్జాతీయ నర్సస్ దినోత్సవం మే 12 తేదీ, సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన స్వచ్ఛంద రక్తదాన శిబిరంను ఆస్పత్రి మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ ఆర్.రఘు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రేసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సి.హనుమంతరావు (59) పలుమార్లు రక్తాన్ని స్వయంగా ఇస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని ఆయన అన్నారు. రక్తదానం చేయడంతో వారిలో నూతన ఉత్తేజితం ఏర్పడుతుందని,రక్త కణాలు తిరిగి పునరుత్పత్తి కావడం జరుగుతుందని అన్నారు. భారత్. పాకిస్తాన్ల మధ్య ఉద్రిక్త పరిస్థితుల దృశ్య రాష్ట్ర ప్రభుత్వం సూచించిన విధంగా ప్రస్తుత పరిస్థితులను అనుసరించి రక్తనిల్వలను అధిక మొత్తంలో సేకరించి ఉంచాలని తెలియజేశారు. అవసరమైతే సైనికులకు పంపనున్నట్లు తెలిపారు.

## వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి : సీ.ఐ. విష్ణువర్ధన్ రెడ్డి



**వెల్దండ మేజర్‌న్యూస్:** వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని వెల్దండ సర్కిల్ ఇన్స్పెక్టర్. విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం . సర్కిల్ పరిధిలోని. పలు మండలాల. ఎస్.ఐలతో పాటు 50 .మంది పోలీసులతో మండల పరిధిలోని కొట్ర. ఎక్స్ రోడ్ వద్ద జిల్లా ఎస్పీ. శ్రీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ ఆదేశాల మేరకు వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా. సీఐ విష్ణువర్ధన్ రెడ్డి.. మాట్లాడుతూ. ఈ వాహనాల తనిఖీలలో. తాగి వాహనం నడిపిన 2. లైసెన్సు లేని 8. ఇన్సూరెన్స్ లేని 17. నెంబర్ ప్లేట్లు.లేని వాహనాలను మొత్తం 40 వాహనాలను. సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు ఇట్టి వాహనాలపై కేసులు నమోదు చేసి వాహన యజమానులను. డ్రైవర్లను కల్వకుర్తి . మెజిస్ట్రేట్. ముందు హాజరు పరచడం జరుగుతుందని. అయినా అన్నారు. అదేవిధంగా. కల్వకుర్తి సబ్ డివిజన్లోని అన్ని గ్రామాలలోని వాహనదారులు. తమ వాహనాలకు సరైన పత్రాలు లేకుండా. రోడ్లపైకి రాకూడదని. ఎవరైనా వాహనదారులు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో. వివిధ మండలాల ఎస్సైలు. పోలీసులు తదితరులు ఉన్నారు.

## వెన్నెలశారీ సెంటర్ ప్రారంభించిన మాజీ శాసన సభ్యుడు డీకే భరత సింహారెడ్డి



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల పట్టణంలోని రాజవీధి మార్కండేయ గుడి సమీపంలో ఉన్న వెన్నెల శారీ సెంటర్ ప్రారంభించిన మాజీ శాసన సభ్యుడు డీకే భరత సింహారెడ్డి. ముందుగా షాప్ యజమాని గీతా రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, బిజెపి నాయకులు, సందీప్ గౌడ్,పాండు, గాంజసాయి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# చెంచు గిరిజనుల సమస్యల సత్వర పరిష్కారానికి కృషి

### - జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి నసీం సుల్తానా - అప్పాపూర్ చెంచుపెంటలో న్యాయ విజ్ఞాన సదస్సు







**లింగాల, మేజర్ న్యూస్:** నాగరిక జీవనానికి దూరంగా నల్లమల అడవుల్లో జీవనం సాధిస్తున్న చెంచు గిరిజనులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకొని వస్తే సత్వర పరిష్కారానికి కృషిచేస్తూ చర్యలు చేపడతామని నాగర్ కర్నూల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి నసీం సుల్తానా అన్నారు. గురువారం మండల పరిధిలోని నల్లమల అడవి ప్రాంతంలో గల అప్పాపూర్ చెంచుపెంటలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి రమాకాంత్ ఆదేశాల మేరకు నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సు కు ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి నసిం సుల్తానా హాజరయ్యారు. ప్రాథమికంగా చట్టాల పట్ల అవగాహన పెంచుకోవడం ద్వారా నేరాలు నిరోధించవచ్చునని సూచిస్తూ పలు చట్టాల గురించి అవగాహన కల్పించారు. చెంచుల జీవన స్థితిగతులు, జీవన విధానం వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు చెంచులు మాట్లాడుతూ తాగునీటి సమస్య నివారణకు ఒక హ్యాండ్పైట్ పంపు లేదా మంచినీటి బావి కావాలని అన్నారు. ఉన్న పది వీధి లైట్లలో రెండు మాత్రమే పనిచేస్తున్నాయని చెంచులు తెలిపారు. త్రాగునీటి అవసరాల కోసం అప్పాపూర్ పెంట సమీపంలో మంజూరైన చెక్ డ్యాం త్వరితగతిన నిర్మించినట్లయితే నాలుగు చెంచు పెంటల యొక్క దాహార్తి మరియు మంచినీటి అవసరాలు తీరుతాయి అన్నారు. ఒక ప్రైమరీ హెల్త్ సెంటర్ మంజూరైంని అది ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని చెప్పారు.అప్పాపూర్ పెంటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసినట్లయితే చుట్టుప్రక్కల ఉన్న ఇతర పెంటలకు వైద్య సదుపాయాలు కల్పించబడతాయన్నారు. కొంతమంది ప్రజలకు ఆధార్ కార్డులు లేవు, పెన్షన్లు రావడం లేదని, రేషన్ కార్డులు లేవని సభ దృష్టికి తెచ్చారు. ఈ సమస్యలపు లింగాల తహసిల్దార్ పాండు నాయక్ స్పందిస్తూ ఒక నెలలోపు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కొంతమందికి సొంత నివాసాలు లేవని, నూతన ఆవాసాలను మంజూరు చేయించాలని కోరారు. అనంతరం అప్పాపూర్ పెంటలోని చెంచు ప్రజలకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ నాగర్ కర్నూల్ మాట్లాడుతూ ప్రజలు జనన మరియు మరణ ధ్రువీకరణ పత్రాలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయరాదని రోడ్డుకు ఎడమవైపున మాత్రమే వెళ్లాలని అన్ని నియమ నిబంధనలు పాటించాలని అన్నారు. ఎవరికైనా ఏదైనా సమస్యలు ఉన్నట్లయితే మా సంస్థ డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నాగర్ కర్నూల్ ను సంప్రదిస్తే వారి యొక్క సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ఈ సమావేశం తదనంతరం మల్లాపూర్ పెంట గ్రామపంచాయతీ ఆవరణలో లీగల్ అవేర్నెస్ క్యాంప్ నిర్వహించారు. వీధిలైట్లు, బోరుబావులు, రోడ్ల సౌకర్యం లేవని చెంచులు తెలిపారు. వీధిలైట్లు, మంచినీటి సౌకర్యం, బోరుబావులు కావాలని కోరారు. పెన్షన్లు, ఆధార్, కార్డులు రేషన్ కార్డులు అంగన్వాడి స్కూల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు చేయమని అడిగారు. ఆధార్, రేషన్ కార్డు, పెన్షన్ సమస్యలను ఒక నెలలోపు పరిష్కరిస్తాం అని అమ్రాబాద్ తహసిల్దార్ హామి ఇచ్చారు. సమావేశం అనంతరం చెంచు ప్రజలకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అచ్చంపేట సీఐ రవీందర్, ఎస్సై ఏ వెంకటేశ్వర్ గౌడ్, మున్ననూర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ దేవ్లా, లింగాల్ తాసిల్దార్ పాండు నాయక్, అమ్రాబాద్ తాసిల్దార్ శైలేంద్ర కుమార్ లింగాల గిర్దావర్ అనిల్, జూనియర్ అసిస్టెంట్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్జి నియామక పరీక్షల్లో మెరిసిన గట్టు స్వర్ణ మల్లికను సన్మానించిన గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ్ మాజీ ఎంపీపీ జె.విజయ్ కుమార్



**ధరూర్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రానికి చెందిన సంఘం స్వర్ణ మల్లిక జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైంది. నాలుగు రోజుల క్రితం వెలువడిన జూనియర్ సివిల్ జడ్జి నియామక ఫలితాల్లో రాష్ట్ర వ్యాప్తంగా 44 మంది ఎంపిక కాగా అందులో స్వర్ణ మల్లిక ఒకరు ఉన్నారు.ఈ విషయాన్ని తెలుసుకున్న జిల్లా గ్రంథాలయాల సంస్థ మాజీ చైర్మన్ జంబురామన్ గౌడు,గట్టు మండల మాజీ ఎంపీపీ జె విజయ్ కుమార్ గద్వాలలోని తమ ఇంటికి వెళ్లి గట్టుకు ఇంతటి ఘన కీర్తి తెచ్చినటువంటి స్వర్ణ మల్లికను శాలువా పూల బోకేతో సన్మానించి స్వీట్లు పంచి తమ సంతోషాన్ని వెలుబుచ్చారు గత కొన్ని సంవత్సరాలుగా గట్టు మండలంలో విద్యాపరంగా చాలా ముందుకు దూసుకెళ్తున్న క్రమంలో స్వర్ణ మల్లికా గట్టు నుండి జడ్జి పోస్ట్ దాకా ఎదగడం తమ ప్రాంతానికి ఎంతో గర్వకారణమని మాజీ ఎంపీపీ విజయ్ కుమార్ పేర్కొన్నారు భవిష్యత్తులో కూడా గట్టు మండలంలో విద్యాపరంగా చాలా ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు ఎందుకంటే ఈ మధ్యకాలంలో వెలువడిన ప్రభుత్వ ఉద్యోగాల నియామకాల్లో చాలామంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడము వివిధ రకాల పరీక్షల్లో మంచి ర్యాంకులతోపాటు మంచి ఫలితాలు రావడమే ఇందు కారణమని విజయ్ కుమార్ కొనియాడారు. స్వర్ణ మల్లిక జడ్జిగా ఎంపిక కావడం జోగులాంబ గద్వాల్ జిల్లాకే గర్వకారణం అన్నారు.అనంతరం వారి తండ్రిగారైనటువంటి న్యాయవాది సంఘం సురేష్ కు వారి పెద్దనాయన సంగం చంద్రశేఖర్ కు వారి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బోర్డర్ చెక్ పోస్ట్‌ల వద్ద పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలి : జిల్లా ఎస్పీ



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రబీ సీజన్ సందర్భంగా వరి ధాన్యాన్ని ఇతర రాష్ట్రాల నుండి నారాయణపేట జిల్లాలోకి రాకుండా బోర్డర్ చెక్ పోస్ట్ లలో ఉండే పోలీస్, రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉంటూ పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలి అని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ తెలిపారు శుక్రవారం ఉదయం నారాయణపేట మండల పరిధిలోని జలాల్పూర్ చెక్ పోస్ట్ ను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. చెక్ పోస్ట్ దగ్గర వాహనాలు తనిఖీ నిర్వహించే విధానాన్ని, వాహనాల నెంబర్లను నమోదు చేసే రిజిస్టర్ ను పరిశీలించి వారికి భద్రతపరమైన సూచనలు ఇవ్వడం జరిగింది. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ... కర్ణాటక రాష్ట్రం నుండి వరి ధాన్యం తెలంగాణ రాష్ట్రం, నారాయణపేట జిల్లాలోకి రాకుండా జిల్లా పరిధిలో 6 బార్డర్ చెక్పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని జలాల్పూర్ చెక్ పోస్ట్, కాన్కుర్తి చెక్ పోస్ట్, కృష్ణ బ్రిడ్జ్ చెక్పోస్ట్, చేగుంట చెక్పోస్ట్ ఉజ్జల్లి చెక్పోస్ట్, సమస్తాపూర్ చెక్ పోస్ట్ ల దగ్గర ఉండే పోలీస్ రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలని సూచించారు. ప్రజలు, వ్యాపారస్తులు పొరుగు రాష్ట్రం నుంచి వచ్చే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయరాదని తెలిపారు. అలాగే పోలీసు అధికారులు బార్డర్ గ్రామాలపై నిఘా ఏర్పాటు చేసి వరి ధాన్యంతో ఉన్న వాహనాలు జిల్లాలోకి రాకుండా చూడాలని అధికారులకు సూచించారు. తనిఖీ నిర్వహించే వాహనాల నెంబర్లను రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. చెక్ పోస్ట్ ల వద్ద ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకుని సమస్యలు ఉంటే పరిష్కరించాలని సిఐ కి సూచించారు. ఎస్పీ గారితో పాటు నారాయణపేట సీఐ శివశంకర్ పోలీసు, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

## జర్నలిస్టుల శిక్షణ తరగతులు నిర్వహించాలని వినతి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లాలో జర్నలిస్టుల శిక్షణ తరగతులు నిర్వహించాలని ప్రెస్ అకాడమీ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయు నారాయణపేట జిల్లా అధ్యక్షులు కోయిలకొండ నారాయణరెడ్డి , రఘు గణప, నక్క శ్రీనివాస్, ఆకుల రాజేష్, సంజీవ ప్రకాష్ తదితరులు.

## జానకి రాములును సన్మానించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** తెలంగాణలో రైతుల ఆత్మహత్య లు సామాజిక, ఆర్థిక విశ్లేషణ అనే అంశంపై పుస్తకం రాయగా దీనికి ఉస్మానియా విశ్వవి ద్యాలయం జానకి రాములు ముదిరాజుకు గౌరవ డాక్టరేట్ అవార్డును ప్రధానం చేసింది. శుక్రవారం చిన్న చింతకుంట మండలము దమగ్నాపూర్ గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్‌రెడ్డి జిఎంఆర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. గౌరవ డాక్టరేట్ అవార్డును పొందిన జానకిరాములును ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. తాను రాసిన పుస్తకాన్ని ఎమ్మెల్యేకు అంద జేశారు. జానకి రాములు మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మీనారా యణ, మాజీ ఎంపీపీ బంగి కృష్ణయ్య, మాజీ సర్పంచ్ హనుమంత్ రెడ్డి, తెలుగు వెంకటేష్ ,గంజి బాలరాజ్, లక్ష్మీనారాయణ, జంగం రవి ,కోట్ల అశోక్ ఉన్నారు.

## పోలీస్ జాగిలంతో ఆకస్మిక తనిఖీలు : జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్




**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నార్కోటిక్స్ స్నైపర్ పోలీసు జాగిలంతో పలు ప్రదేశాలలో ఆకస్మి కంగా తనిఖీలు నిర్వహించడం జరి గిందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ తెలిపారు. గంజాయి మత్తు పదార్థాల నిర్మూలన గురించి అక్రమ రవాణా జరగకుండా మరికల్ లో పకడ్బందీగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా కిరాణా షాపులలో బస్టాండ్ లో అనుమానంగా ఉన్న చోట ఇటుక బట్టిల వారు పనిచేసే చోట పన్ షాప్ లలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రజలు ఎవరైనా గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు వినియోగిస్తున్న లేదా రవాణా చేసిన సరఫరా చేసిన వెంటనే డయల్ 100 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుతది అని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మరికల్ పోలీసులు నార్కోటిక్స్ స్నైపర్ డాగ్ విక్కి, డాగ్ హ్యాండ్లర్ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ టోర్నీ విజేత బీంపురం జట్టు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ర్యాలం పాడు గ్రామంలో సవారమ్మ ధ్యవర్ సందర్భంగా గత రెండు రోజులుగా సుదర్శన్ రెడ్డి యువసేన ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించారు గురువారం రాత్రి జరిగిన కబడ్డీ పోటీలలో బింపురం జట్టు మెదటి బహుమతి సాధించగా రెండవ స్థానం లో పచ్చర్ల గ్రామము, మూడవ స్థానం లో ర్యాలంపాడు గ్రామం, నాలుగవ స్థానం లో గట్టు గ్రామ విజయం సాధించాయి గెలుపొందిన జట్లకు బహుమతి దాతలు చిట్టెం రంగా రెడ్డి, అంపన్న, తిమ్మప్ప, లక్ష్మన్న, నరసింహ రెడ్డి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చిట్టెం పురుషోత్తం రెడ్డి, జనార్ధన్, గజేంద్ర, రాముడు, నర్సింహులు, బీమన్న, వెంకటేష్ రంగన్న, రాజు, ప్రకాష్, పెద్ద నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించిన నమ్రతకు సన్మానం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** గత నెలలో విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో ఇంటర్ మొదటి సంవత్సరములో 470 మార్కులగాను 468 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు సాధించిన సందర్బంగా విద్యార్థిని ఇ. నమ్రత ను తన తల్లి నిర్మల యొక్క సహవిద్యార్థులు, స్నేహితులు ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో శెట్టి శ్రీనివాస్, కే వెంకట్రాంరెడ్డి, ఏ శశిధర్ జోషి, నీలి మాణిక్యప్ప బక్క ఈరు, బర్ల ఆనంద్ కవిత వీణ మాదురి సునీత తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల ఆశయ సాధనకు కృషి చేయాలి

**- ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి - పెబ్బేరులో టెన్త్ విద్యార్థులను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే**





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయ సాధనకు కృషి చేయాలని నేటి విద్యార్థులు రేపటి భావి భారత పౌరులు విద్యార్థులు విద్యుత్ తో పాటు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరిచి తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి పిలుపునిచ్చారు. ఉన్నత చదువులతోనే ఉత్తమ గుర్తింపు 10వ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించి అభినందించారు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి. ఉన్నతమైన చదువులతోనే విద్యార్థులకు ఉత్తమ గుర్తింపు లభిస్తుందని, ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో ఉంటూ అత్యున్నత శిఖరాలను అధిరోహించాలంటూ వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు శుక్రవారం పెబ్బేరు మండల పరిధిలోని వివిధ పాఠశాలలకు సంబంధించి పదవ తరగతి పరీక్షలలో ఉన్నతమైన మార్కులు సాధించిన విద్యార్థులను ఆయన శాలువాలతో సన్మానించారు పెబ్బేరు మండలంలోని ఎం జె పీ ఉన్నత పాఠశాలకు చెందిన అనూషను పెబ్బేర్ మోడల్ స్కూల్ చెందిన ఝాన్సీ రాణిని కంచిరావుపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన రామచందర్ ను రంగాపురం ఉన్నత పాఠశాలకు చెందిన %ూఎ% రజియా బేగం ను సూగురు ఉన్నత పాఠశాలకు చెందిన %ఎ%. శ్రావణిని పెబ్బేరు కస్తూర్బా గాంధీ గురుకుల బాలికల విద్యాలయానికి చెందిన ఐశ్వర్య ను పెబ్బేరు ఉన్నత పాఠశాలకు చెందిన నవ్యను అయ్యవారిపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన హసీమ బేగం ను, యాపర్ల ఉన్నత పాఠశాలకు చెందిన శివానిని పెబ్బేరు బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన %ు% స్వప్నను గుమ్మడం ఉన్నత పాఠశాలకు చెందిన నరేష్ ను వైశాఖ పురం ఉన్నత పాఠశాలకు చెందిన %ు% మేనకను, ఎమ్మెల్యే సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనే క్రమశిక్షణ అలవర్చుకోవాలని తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఉన్నతమైన భవిష్యత్తు మార్గాలను ఎంచుకోని పట్టుదలతో సాధించాలని ఆయన సూచించారు కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ కురుమూర్తి, నాయకులు సత్యం, వెంకట రాములు, దయాకర్ రెడ్డి రంజిత్ కుమార్, సురేందర్ గౌడ్, యుగేందర్ రెడ్డి, గంధం రాజశేఖర్, యాపర్ల రాంరెడ్డి, గుమ్మడం వెంకట్రామిరెడ్డి, వేణు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 2 నుండి ప్రారంభమయ్యే భూభారతి రెవెన్యూ సదస్సులకు తాసిల్దార్లు సిద్ధంగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** జూన్ 2 నుండి అన్ని మండలాల్లో భూ భారతి రెవెన్యూ సదస్సులు ప్రారంభమయ్యే అవకాశం ఉందని, తహశీల్దార్లు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో తహసీల్దార్లతో సమీక్ష స్నావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ మే 5 నుండి పైలెట్ ప్రాజెక్టుగా గోపాల్ పేట మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసుకొని రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, జూన్ 2 నుండి అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. అందువల్ల రెవెన్యూ సదస్సు నిర్వహణకు అవసరమైన సిబ్బంది ఎంపిక చేసుకోవడం, రెవిన్యూ సదస్సుకు తీసుకువెళ్లాల్సిన రికార్డులు అన్ని సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ధరణిలో ఉన్న పెండింగ్ దరఖాస్తులను వెంటనే ఆర్డీఓ లాగిన్ కు పంపించాలని, ఆర్డీఓ లాగిన్ నుండి కలెక్టర్ లాగిన్ కు పంపించాల్సిందిగా ఆదేశించారు. భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించే నాటికి ధరణి లాగిన్ లో పెండింగ ఉంచుకోవద్దని సూచించారు. భూ భారతి చట్టంలో ఉన్న నిబంధనలు, ధరణిలో పరిష్కారం కానీ సమస్యలు భూ భారతి ద్వారా ఎలా పరిష్కరించవచ్చు, అందుకు గల భూభారతిలో చట్టంలో ఉన్న నిబంధనల పై తహశీల్దార్లకు ఒక్కో అంశం వారిగా అవగాహన కల్పించారు. అదేవిధంగా పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక అయిన గోపాల్ పేట రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులు, పరిష్కారానికి ఉన్న అవకాశాలు, ఎదురైన సమస్యల పై తహసిల్దార్ పాండు ద్వారా తహసీల్దార్లకు అవగాహన కల్పించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం, తహశీల్దార్లు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో శౌచాలయులు నిర్మించాలి..!!

**- మూత్రశాలలు వాష్ రూమ్‌ల బాధలను తొలగించండి**


**- కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ డిమాండ్**



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలో దాదాపు 80 వేలకు పైగా జనాభా ఉన్నప్పటికీ ప్రతిరోజు మరో 50 వేల మంది రోజువారి అవసరాల గురించి వ్యాపార నిమిత్తము జిల్లాకేంద్రానికి వచ్చిపోయే వారు ఉదయం నుండి సాయంత్రం వరకు ఉంటారు. కానీ జిల్లా కేంద్రంలో ఎక్కడ కూడా శౌచాలయంలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని రద్దీ కేంద్రలైన సంత బజార్ ప్రభుత్వ ఆసుపత్రి ముందు, సరాఫ్ జార్ చౌక్ బజార్ తదితర కేంద్రాల వద్ద వారి వారి రోజువారి అవసరాల కోసం మూత్రశాలలు వాష్ రూమ్ లు లేకపోవడం వల్ల ఆయా వ్యాపార కేంద్రాల వద్ద టాయిలెట్ సౌకర్యములు లేకపోవడం వల్ల వస్త్రా వ్యాపరం బంగారము కూరగాయలు తదితర వస్తువుల వినియోగదారులు ఎంతో ఇబ్బందిగా బాధపడుతున్నారని అన్నారు. మరీ ముఖ్యంగా సరాఫ్ బజార్ లో విలువైన బంగారు కొనుగోలు దారులు గంటల తరబడి ఆయా షాపుల ముందు ఎదురుచూపులు చూడవలసి వస్తుందని అన్నారు పట్టణ కేంద్రంలో ముందే ఇరుకుగా ఉన్న రోడ్ల వల్ల వాహనాల పార్కింగ్ సౌకర్యాలు లేక ఇబ్బందులకు గురి అవుతుంటే వాష్ రూమ్ లో మూత్రశాలలు కనీస సౌకర్యాలు లేకపోవడం వల్ల మరెన్నో బాధలకు లోనవుతున్న తమ ఇబ్బందులు ఎవరి దగ్గర చెప్పుకోవాలో తెలియని పరిస్థితి ఉందన్నారు. లక్షల రూపాయలు వెచ్చించి సరాఫ్ బజార్లో కట్టిన సులబ్ కాంప్లెక్స్ ప్రారంభానికి ఎందుకు నోచుకోకపోవడం లేదని ప్రశ్నించారు. ఇట్టి విషయంలో వెంటనే జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని దాన్ని ప్రారంభించడమే కాకుండా సంత బజారులో ప్రభుత్వ ఆస్పత్రి ముందు ఉన్న పాత మరుగుదొడ్డి స్థానంలో సులబ్ ఇంటర్నేషనల్ ద్వారా కట్టించాలని ప్రజల తరపున డిమాండ్ చేస్తూ అన్నారు.

## ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

**- ఈదుల బావి గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఎన్నిక**



**అచ్చంపేట మేజర్ న్యూస్. :** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం ఈదులబావి గ్రామంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇళ్ల పథకం, రాజీవ్ యువ వికాస్ పథకంపై అవగాహన కార్యక్రమము నిర్వహించి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఈదులబావి గ్రామ నూతన కాంగ్రెస్ పార్టీ కమిటీని ఎన్నుకున్నారు. 1.అధ్యక్షులు. చిక్కుడు చెన్నయ్య 2.ఉపాధ్యక్షులు. 1.చంద్రకంటి సాయిలు, 2. మండలి వెంకటేశ్వర్లు. 3.గ్రామ ప్రధాన కార్యదర్శి.చిక్కుడు విష్ణు. 4.గ్రామ కోశాధికారి. చిక్కుడు వెంకటేశ్వర్లు. 5.సహాయ కార్యదర్శి.సయ్యద్ బాబా. 6.ప్రచార కార్యదర్శి. చిక్కుడు మల్లికార్జున్. 7.గ్రామ కార్యదర్శి. 1.చిక్కుడు కేశవులు. 2. చిక్కుడు వెంకటేశ్వర్లు. అనంతరం నూతనంగా ఎన్నుకున్న గ్రామ కమిటీని సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డాక్టర్ వెంకటయ్య, డిసిసి కార్యదర్శి కోరే రేణయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మండలి శివ,మాజీ మండల యూత్ అధ్యక్షులు ఎండి ఖైరాత్, మాజీ ఎంపీటీసీ, కంచే అనూష వెంకటేష్, బీసీ సెల్ మండల అధ్యక్షులు జాల మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం
10 మే 2025

## భూ సమస్య ఉన్న ప్రతి రైతు రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలి




**గోపాలపేట మేజర్ న్యూస్ :** భూ సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి సూచించారు శుక్రవారం మండల పరిధిలోని ఏదుట్ల గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సు ను సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు రెవెన్యూ సదస్సులో సహాయక కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని భూ సమస్యలు ఉన్నవారు తగిన ఆధారాలు తీసుకువస్తే సహాయ కేంద్రంలో నమూనా ప్రో ఫార్ములా లో దరఖాస్తు పూరించి ఇస్తారని చెప్పారు ప్రజల తమ సమస్యల పట్ల ఆందోళన పడవలసిన అవసరం లేదని భూభారత ద్వారా ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించారు పరిష్కరించే ప్రయత్నం చేయాలని సక్సెస్ కు సంబంధించి వెంటనే నోటిఫికేషన్ జారీ చేయాలని ఆదేశించారు గ్రామంలో 28 దరఖాస్తులు వచ్చాయని అన్నారు పైలెట్ ప్రాజెక్టు కింద గోపాల్పేట మండలాన్ని ఎంపిక చేసుకొని రెవెన్యూ సదస్సు మే 5వ తేదీ నుండి మండలంలో ఆయా గ్రామాల్లో నిర్వహించగా ఇప్పటివరకు 322 దరఖాస్తులు రావడం జరిగిందని అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం తాసిల్దార్ పాండు రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అజూర్ సోలార్ పవర్ కంపెనీ ఎదుట రైతుల ధర్నా



**వెల్దండ. మేజర్ న్యూస్ :** అజూర్ సోలార్ పవర్ కంపెనీ అక్రమంగా కబ్జా చేసి ఆక్రమించిన మా భూమిని మాకు ఇప్పించాలని డిమాండ్ చేస్తూ ఇర్లపల్లి మల్లమ్మ బి రాములు దంపతులు కుటుంబ సభ్యులు మధ్యదారులతో కలిసి శనివారం వెల్దండ మండల పరిధిలోని తుమ్మినోనీ పల్లి గ్రామ సమీపంలో కంపెనీ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మల్లమ్మ రాములు మాట్లాడుతూ..రాచూర్ శివారులోని సర్వే నెంబర్లు 238,239 లలో 3-30 గుంటల భూమిని 2006 సంవత్సరంలో కొనుగోలు చేశామని ,మాకు తెలియకుండా మా భూమిని కొందరు మోస పూరిత కాగితాలతో అమ్ముకుని మోసం చేశారని అన్నారు. ప్రస్తుతం మా భూమి అజూర్ సోలార్ పవర్ ప్లాంట్ వారి ఆధీనంలో ఉందని, ప్రస్తుతం చట్ట ప్రకారం పాసు పుస్త కాలు మా పేరు మీద ఉన్నాయని రైతులు తెలిపారు. అధికారులు , గ్రామ పెద్దలు న్యాయం చేయాలని కోరారు. లేని పక్షంలో కంపెనీ ఎదుట ఆత్మహత్య శరణ్యం అని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## జిల్లా ఆసుపత్రిలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవం



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ మరియు సూపరిండెంట్ డాక్టర్ రామ్ కిషన్ , డాక్టర్ నరసింహ జీవన్, సి ఎం ఒ డాక్టర్ రాఘవేంద్ర, ప్యాథాలజిస్ట్ డాక్టర్ సుందరీ దేవి, నర్సింగ్ సూపరిటెండెంట్ సువర్ణ, ప్రభావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్పిటల్లో అడ్మిట్ అయిన రక్తసంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికి, రక్తహీనత గల తల్లులకు, ఎమర్జెన్సీ బ్లడ్ ట్రాన్స్ఫ్యూషన్ అవసరమయ్యే పేషెంట్ల కొరకు ఉపయోగించడం జరుగుతుందని వారు తెలిపారు ప్రతి ఒక్కరు రక్తదానం చేయడం వల్ల వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంటుందని, రక్తదానం చేయడం వల్ల ఎలాంటి నష్టం లేదన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు అత్యవసర సమయాల్లో రక్తం అందించిన వారికి పునర్జన్మ ప్రసాదించిన వాళ్ళం అవుతాము. రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన వాలంటీర్లకు డోనర్స్ లకు అభినందించారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా ఇట్టి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఇట్టి సందర్భంలో ఎన్ ఓ ఏ ప్రెసిడెంట్ కవిత, జనరల్ సెక్రెటరీ రాజు, షబ్బీర్, ఓం ప్రకాష్, హనుమంతు, విజయకుమార్, దీక్షిత్ కుమార్, కిరణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, ముస్తఫా, వి విజయలక్ష్మి, జమున పాల్గొనడం జరిగింది.

# మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**- మున్సిపల్ కార్యాలయ సిబ్బందికి సమ్మె నోటీస్**

**- ఎంశంకర్ నాయక్ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి**



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** దశాబ్ద కాలాలు పోరాటం చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాసే ప్రయత్నం చేస్తే సహించేది లేదని కేంద్ర ప్రభుత్వానికి తిరుగుబాటు తప్పదని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం శంకర్ నాయక్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు అచ్చంపేట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ సిబ్బంది సానిటరీ ఇన్స్పెక్టర్ గణేష్ కు సిఐటియు సంఘం కార్మికుల ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్ద కాలం పోరాటం చేసి 44 కార్మిక చట్టాలను సాధించుకుంటే 29 చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చి కార్మికులు పోరాటం చేసే హక్కు సమ్మె చేసే హక్కు లేకుండా కాలరాయడం సంగాల ఐక్యతతో ఉద్యమాలు చేయకుండా చీల్చివేసే ప్రయత్నం కోసమే ఇటువంటి చట్టాలు తీసుకొస్తున్నారని ఆ చట్టాలు వెనక్కి తీసుకోవాలని ఉన్న చట్టాలను పునరుద్ధరించాలని మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మికులు అత్యధిక సంఖ్యలో పాల్గొని అచ్చంపేట పట్టణంలో ర్యాలీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి బి రాములు మున్సిపల్ కార్మికులు సాయిలు గంగయ్య సైదులు వెంకటయ్య బాలమ్మ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్ట్ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

**- భావోద్వేగానికి గురైన బాధిత కుటుంబీకులు**

**- టియుడబ్ల్యూజేఐజేయు తమకు అండగా నిలిచిందనన్న బాధితులు**



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** మృతి చెందిన జర్నలిస్టు కుటుంబాలకు ప్రభుత్వం తరపున వచ్చే సంక్షేమ ఫలాలను అందించేందుకు టీయూడబ్ల్యూజే ఐజేయు నారాయణపేట జిల్లా శాఖ అండగా ఉంటుందని యూనియన్ జిల్లా అధ్యక్షులు కోయిలకొండ నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ లోని మీడియా అకాడమీ ఆఫ్ తెలంగాణ భవన్లో జరిగిన జర్నలిస్టుల సంక్షేమం-ప్రజా ప్రభుత్వ ప్రాధాన్యం అనే కార్యక్రమంలో నారాయణపేట జిల్లాకు చెందిన జర్నలిస్టులు యాదగిరి మహేష్( 6 టీవీ) , రాఘవేందర్ ( ఏబీఎన్ ఛానల్)ల ఆకస్మిక మృతి పట్ల జర్నలిస్టు సంక్షేమ నిధి నుంచి మంజూరైన రూ. 1 లక్ష చెక్కును టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ నేతృత్వంలో ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మృతి చెందిన జర్నలిస్ట్ కుటుంబాలకు రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. అలాగే విద్యార్థుల చదువు కోసం ప్రతినెల రూ.1000, మృతుని భార్యకు ప్రతినెల రూ. 3వేల పెన్షన్ అందించడం జరుగుతుందన్నారు. నారాయణపేట జిల్లాలో జర్నలిస్టుల సంక్షేమం కోసం టియుడబ్ల్యూజే ఐజేయు ఎంతగానో దోహదపడుతుందని కొవిడ్ బారిన పడిన ఎంతోమంది డెస్క్, వర్కింగ్ జర్నలిస్టులకు ఆర్థిక సహాయం ఇప్పించడం జరిగిందని, జిల్లా చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో సుమారు 230 మందికి పైగా జర్నలిస్టులతో జిల్లా ప్రథమ మహాసభను విజయం చేసి తమ సత్తాను ఋజువు చేశామన్నారు. మాగనూరుకు చెందిన విలేకరి వెంకటపతి కుటుంబానికి కూడా ఇప్పటికే ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. ఇటీవల మృతి చెందిన ఉట్కూరు మండల ఉర్దూ రిపోర్టర్ కు సైతం వీలైనంత త్వరగా ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తామన్నారు. అంతేకాకుండా ఈ నెల చివరి వరకు పేట జిల్లాకు చెందిన జర్నలిస్టులకు జర్నలిస్టు కుటుంబాలకు హెల్త్ క్యాంపు నిర్వహించబోతున్నామని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం తమ యూనియన్ ఎంతో కట్టుబడి ఉందని జర్నలిస్టుల సంక్షేమమే తమ ప్రథమ లక్ష్యమన్నారు. నారాయణపేట జిల్లా చరిత్రలో ప్రెస్ క్లబ్ తాత్కాలిక భవనం ఏర్పాటు చేసి జర్నలిస్టుల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టామని అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దిశా ఉమ్మడి జిల్లా బ్యూరో చేగూరి నరసింహులు, రఘు గణప, నక్క శ్రీనివాస్, ఆకుల రాజేష్, సంజీవ ప్రకాష్, విఠోబా తదితరులు పాల్గొన్నారు.

# నయాఫాసిజం అత్యంత ప్రమాదకరం

**- సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు**




**పాలమూరు మేజర్ న్యూస్:** మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న నయా ఫాసిజం అత్యంత ప్రమాదకరం అని,ఎర్రజెండా నీడలోనే పెట్టుబడిదారుల పీక మనచడమే గాక ప్రపంచ శాంతి వర్ధిల్లుతుందని సిపిఎం మహబూబ్నగర్ జిల్లా కార్యదర్శి ఏ రాములు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో సోవిట్ సోషలిస్ట్ ఎర్రసైన్యం ఫాసిజంపై విజయం సాధించి 80 ఏళ్ళు పూర్తి అయిన సందర్భంగా జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారీ విధానాలను భూస్థాపితం చేయడం ద్వారా ఎర్రజెండా నీడలో రష్యా సోషలిజం ఏర్పాటయిందని గుర్తు చేశారు. కమ్యూనిస్టు దేశాలను కూల్చి తిరిగి పెట్టుబడిదారీ వ్యవస్థను తీసుకురావడానికి చేసిన ప్రయత్నాలను తిప్పికొట్టింద న్నారు. ఎర్రజెండా నీడలో ప్రజల తిరుగుబాటు అభివృద్ధి చెందిన దేశాల్లో తప్ప వెనుకబడిన దేశాల్లో సాధ్యం కాదన్న చర్చ పోషలిస్టు దేశాల ఏర్పాటుతో అది నిజం కాదని తేలిందన్నారు. పెట్టుబడిదారీ దేశాలు తమ వ్యవస్థ 10 ఏళ్లకు ఒకసారి సంక్షోభంలోకి వెళతాయని నాడు మార్క్స్ అన్న విషయం నేడు మనం అనేక దేశాలలో చూస్తున్నామన్నారు. పుల్వామా దాడి మొదలుకొని నేటి కాశ్మీర్ లో 28 మంది మరణించడం వరకు పూర్తి బాధ్యత బిజెపి దే అన్నారు. ఇప్పటికైనా పాక్ దుశ్చర్యలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఎటువంటి ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత కేంద్రానిదే అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లె గోపాల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కురుమూర్తి,పద్మ, నాయకులు కిష్టయ్య,ఖమర్ అలి చంద్రకాంత్, ప్రశాంత్, వి జనార్దన్,ఖాజామైనుద్దీన్, భరత్ పాల్గొన్నారు.

# మైనార్టీ గురుకుల పాఠశాల అభ్యున్నతికై పాటుపడతాం

**- విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలి**

**- టెన్త్, ఇంటర్ ఫలితాలు బేస్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందాన్ని అభినందించిన మైనార్టీ పెద్దలు**




**మక్తల్ మేజర్న్యూస్:** పట్టణ కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాల అభ్యున్నతికై తమ వంతు పాటుపడతామని, విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలనీ, 2024- 25 విద్యా సంవత్సరంలో టెన్త్, ఇంటర్ ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించడం ఎంతో గర్వంగా ఉందని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందాన్ని మైనార్టీ పెద్దలు ఎంతగానో అభినందిస్తూ సన్మానించారు. నియోజకవర్గ కేంద్రమైన మక్తల్ పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో శుక్రవారం మత పెద్దలు మైనార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి సమావేశంలో పాఠశాల యందు తీసుకోవాల్సిన పనులు, పాఠశాల డెవలప్మెంట్ పనుల గురించి సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. మైనార్టీ గురుకుల పాఠశాలలో అడ్మిషన్లు పెంచే విధంగా తమ వంతు కృషి చేస్తామని మైనారిటీ పెద్దలు తెలియజేశారు. అదేవిధంగా ఈ సంవత్సరము పదవ తరగతి, ఇంటర్మీడియట్ యందు 100% ఉత్తీర్ణత సాధించినందుకు ప్రిన్సిపాల్ ఏలిజబెత్ రాణిని, అధ్యాపకులైన ఆఫీస్ సబార్డినేట్ అస్మా, బాటని జూనియర్ లెక్చరర్ గోరీలను శాలువతో ఘనంగా సన్మానించడం జరిగినది.ఈ కార్యక్రమంలోమత పెద్దలు మౌలానా అలిమ్ కౌసర్, ఖాజీ షాబుద్దీన్,ఎంఎంసీ డైరెక్టర్లు శాలంబిన్ ఉమార్,మొహమ్మద్ ఫయాజ్,మాజీ కౌన్సిలర్ అన్వార్ హుస్సేన్, టిఆర్ఎస్ నాయకులు మన్నాన్ ,మున్వార్ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి. సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు.




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఈనెల 20న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బి ఆంజనేయులు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తా మార్కెట్ యార్డ్ వద్ద భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులతో కలిసి సమ్మె పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత లేబర్ కోడులను అమలు చేసి పెట్టుబడిదారీ వర్గానికి కొమ్ముకాయాలని చూస్తున్నదన్నారు, ప్రతి కార్మికుడు సార్వత్రిక సమ్మెలో పాల్గొని కార్మికుల ఐక్యత చాటాలన్నారు, ఈ కార్యక్రమంలో భవన నిర్మాణం కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, సభ్యులు రాజు, యాదయ్య, రాజు గౌడ్, ప్రభాకర్ రెడ్డి, ప్రభాకర్, శివ, నాగేష్ తదితరులు ఉన్నారు.

## నిఘా నేత్రాలతో మరింత భద్రత : ఎస్సై మాధవరెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** నిఘా నేత్రాలతో మరింత భద్రత ఉంటుందని కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా యంగంపల్లి గ్రామంలో కుడుముల శ్రీనివాస్ రెడ్డి, లంకల ప్రశాంత్ రెడ్డి సహకారంతో ఒక లక్ష యాభై రూపాయలతో 13 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు, సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎస్సై మాధవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు, వందమంది నేత్రాలు ఒక సీసీ కెమెరాకు సమానమన్నారు, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై సూచించారు, ఈ సందర్భంగా గ్రామస్తులు ఎస్సై మాధవరెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఎదురే సత్యం, మాజీ ఉపసర్పంచ్ రామస్వామి, కిరణ్, జహంగీర్, గుర్రాల రాజు, కిషోర్ రెడ్డి, రవి, రామోజీ, ఆలూరి చెన్నయ్య, పోలీస్ సిబ్బంది, గ్రామ పంచాయతి సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## చింతరేవుల ఆంజనేయస్వామి వారిని దర్శించుకున్న జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరిత



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెద్ద చింతరేవుల ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామి వారిని జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## నేడు మీసేవ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

**నర్వ మేజర్ న్యూస్ :** నేడు నారాయణపేట జిల్లా మీసేవ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుందని మీసేవ జిల్లా అధ్యక్షులు మహిమూద్ అన్సారి,ఉపాధ్యక్షులు కమ్రుద్దీన్,శంకర్ లు తెలిపారు.ఈ యొక్క నూతన కమిటీ ఎన్నికకు మీసేవ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు బైరా శంకర్, జనరల్ సెక్రెటరీ అబ్దుల్ మోహిద్ లు హాజరవుతున్నారు.కాబట్టి నారాయణపేట జిల్లాలోని అన్ని మండలాల పాత మీసేవ కేంద్రాల నిర్వహకులతో పాటు కొత్తగా మంజూరైన మీసేవ నిర్వాహకులు కూడా హాజరు కావాలన్నారు. సమావేశం వేదిక నారాయణపేట జిల్లా కేంద్రంలోని మోడ్రన్ హై స్కూల్ గవర్నమెంట్ ఆసుపత్రి పక్కన ఉంటుంది.కాబట్టి అందరు మీ సేవ నిర్వాహకులు ఉదయం 10 గంటలకు వేదిక వద్దకు చేరుకోవాలి.సమావేశ అనంతరం భోజన సదుపాయం కలదు.ప్రతి ఒక్కరు సమయపాలన పాటించి త్వరగా చేరుకొని విజయవంతం చేయాలన్నారు.

## గడ్డివాములు నిప్పు అంటుకొని రైతులకు భారీ నష్టం



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పారుచర్ల గ్రామంలో గడ్డివాములు నిప్పంటూకోని రైతులకు తీవ్ర నష్టం ఏర్పడింది.సిందనూరు గుండన్న మనుమడు నరేష్ వివాహ మహోత్సవ సంబరాలలో ఆనందంగా ఇంటికి వచ్చే సమయంలో విషాదమైన వార్త విని ఆశ్చర్యానికి గురై అక్కడి నుంచి పరుగెత్తుకుంటూ అక్కడికి వెళ్లి చూడగా వ్యవసాయ పొలం దగ్గర పశు గ్రాసం కొరకు గడ్డివాములు వేసుకున్న రైతుల 6 గడ్డివాములు ప్రమాదవశాత్తు అంటుకొని మంటలు చెలరేగుతున్న సమయంలో రైతులు ఫైర్ స్టేషన్కు ఫోన్ చేయగా ఫైర్ ఇన్స్పెక్టర్ రాకేష్ ఫైర్ పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని ఫైర్ ఇంజన్ మరియు జనరేటర్ వాటర్ పంప్ సహాయంతో మంటలు అదుపు చేసినరు. ఇట్టి గడ్డివాముల రైతులు సిందనూరు గుండన్న 2 గడ్డి పాములు, సింధనూరు సర్వేషు 1 పాములు, సిందనూరు శాంతన్న 1, సింధనూర్ రంగస్వామి తండ్రి కిష్టన్న 1, చిందనూరు వెంకటేష్ 1, మొత్తం 6,గడ్డివాముల ఆర్థిక నష్టం 7 లక్షలు పైబడి ఉండవచ్చు అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుండి ప్రజా ప్రతినిధులు, అధికారులు ఆర్థిక సాయం అందేలా చూడాలని రైతులు కోరుతున్నారు. ఒక ఎద్దు, ఒక ఆవు మంటల్లో చిక్కుకొని గాయాలు కాగా ప్రాణాలతో బయటపడ్డాయి.

## మూఢ విశ్వాసాలకు దూరంగా ఉండాలి జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు అశోక్ గౌడ్



**పాలమూరు మేజర్ న్యూస్ :** విద్యార్థులు మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు అశోక్ గౌడ్ అన్నారు. దివిటీ పల్లి డబుల్ బెడ్ రూమ్ లో పి బాలకిష్టయ్య గౌడ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మర్ క్యాంపులో ఆయన శుక్రవారం మ్యాజిక్ షో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు సైన్సును, శాస్త్ర విజ్ఞానాన్ని నమ్మాలని, మారుతున్న సాంకేతిక పరిజ్ఞానం పట్ల అవగాహ న పెంచుకోవాలన్నారు.చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని,ఫోన్,టీవీల్లో మంచి విషయాలు తెలుసుకోవాలన్నారు. బాలకృష్ణయ్య గౌడ్ ట్రస్ట్ ఉచిత శిక్షణ శిబిరాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్, టీఎస్ యుటిఎఫ్ మహబూబ్ నగర్ అర్బన్ మండల ఉపాధ్యక్షులు కథలయ్య, సహాయ కార్యదర్శి హేమంత్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశం గెలుపు కోసం ప్రత్యేక పూజలు



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం ధర్మదాయ శాఖ, కమిషనర్ ఆదేశాల ప్రకారం మేరకు ఆలయ వ్యవస్థాపక వంశీయులు పట్వారి ప్రహ్లాద రావు, కార్యనిర్వహణ అధికారి ఎం. సత్య చంద్రారెడ్డి ఉగ్రవాదంపై భారత్ జరుపుతున్న ధర్మ యుద్ధంలో ఆపరేషన్ సింధూర విజయవంతంగా పూర్తి అవ్వాలని భారత దేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరం ఇప్పుడు ఒక సైనికుల పనిచేయాలని, ఏకతాటిపై నిలుచుని దేశానికి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పెద్ద వీరన్న, మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ డైరెక్టర్ సవరన్న, నరేందర్, నాయక్ మధు, ఉప్పర్ నారాయణ, మద్దెల బండ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** కుటుంబ కలహాలతో విసిగి వేసారిన భార్య భర్త పై పెట్రోల్ పోసి నిప్పంటించడంతో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన జడ్చర్ల పట్టణంలో ఆలస్యంగా వెలుగు చూసింది. స్థానిక సి ఐ కమలాకర్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... జడ్చర్ల పట్టణం కావేరమ్మ పేట కు చెందిన రాములు (55) కు తిరుపతమ్మ అనే మహిళతో 23ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం ఉన్నారని పేర్కొన్నారు. కాగా రాములు మద్యానికి బానిసైన నిత్యం భార్య తో గొడవలు పడుతుండేవాడని తెలిపారు. నిత్యం మద్యం తాగి భర్త గొడవలు చేస్తుండడంతో విసుగు చెందిన తిరుపతమ్మ గత సోమవారం సాయంత్రం మద్యం మత్తులో గొడవ పడుతున్న భర్త పై పెట్రోల్ పోసి నిప్పంటించడంతో తీవ్ర గాయాలు కావడంతో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారని నాలుగు రోజులుగా చికిత్స పొందుతూ శుక్రవారం మరణించాడని తెలిపారు. మృతుడి తమ్ముడు యాదయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## విద్యుత్ షా గురై ఇంట్లో ఉన్న వస్తువులు దగ్ధం

గోపాలపేట మేజర్ న్యూస్ :మండల పరిధిలోని సాకల్ పల్లి గ్రామంలో ఓ ఇంట్లో విద్యుత్ షాక్ తో ఇంట్లో ఉన్న వస్తువులు పూర్తిగా దగ్ధమైనట్లు బాధితులు తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన తెలుగు సంగమోని రంగమ్మ చిన్న కిరాణం కొట్టు నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తుంది రోజు మాదిరి గురువారం రాత్రి భోజనం అనంతరం తనతో పాటు మరో ఆరుగురు కలిసి మిద్దె మీద నిద్రిస్తుండగా ఇంట్లో కింద విద్యుత్ షాక్ గురై ఇంట్లో ఉన్న వస్తువులు బంగారు డబ్బులు అంటుకున్నాయి చుట్టుపక్కల ఇల్లు వారు గుర్తించి వారిని నిద్ర నుండి లేపి చూడగా ఇంట్లో ఉన్న వస్తువులు బంగారు డబ్బులు పూర్తిగా దగ్ధమయ్యాయని తెలిపారు ఆడపిల్లల పెళ్లిల కోసం పోగు చేసుకున్న డబ్బులు పూర్తిగా కాలిపోయాయని తినడానికి తిండి కట్టుకోవడానికి బట్ట లు లేవని తెలిపారు ప్రభుత్వం ఆదుకోవాలని బాధితురాలు కోరారు.

## చాయ్ కోసం వెళ్ళిన వృద్ధుడు అదృశ్యం



జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ : మండలంలోని శంకరాయ పల్లి తండాకు చెందిన అంగోతు పర్ష (68) అనే వృద్ధుడు చాయి తాగి వస్తానని వెళ్లి కనపడకుండా పోయినట్లు స్థానిక సి ఐ కమలాకర్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. భార్య లక్ష్మీ పిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... మంగళవారం ఉదయం 9 గంటలకు తన భర్త చాయి తాగి వస్తానని ఇంటి నుంచి వెళ్లాడని ఎంతకు తిరిగి రాక పోవడంతో చుట్టూ ప్రక్కల గ్రామాల్లో విచారించి పిర్యాదు చేసినట్లు తెలిపారు. వృద్ధుడి ఆచూకీ తెలిసిన వాళ్లు జడ్చర్ల పోలీసులను సంప్రదించ వలసిందిగా ఆయన పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదాలు నివారణకు చర్యలు మక్తల్ సీఐ రామ్ లాల్




**మక్తల్ మేజర్ న్యూస్ :** జిల్లా యస్ పి యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పట్టణ కేంద్రంలోని 167వ జాతీయ రహదారి పై రోడ్డు ప్రమాదాల నివారణ గురించి వాహనాలకు రేడియం స్టిక్కర్స్ అందజేయడం జరిగిందని మక్తల్ సీఐ రామ్ లాల్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం జాతీయ ప్రధాన రహదారిపై రైతులు, ప్రజలు ధాన్యాన్ని ఎండ పోస్తూ వాహనాలను ట్రాక్టర్లను బైకులను ఆటోలను అలాగే రోడ్డుపై నిలపడం వల్ల రాత్రి సమయంలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా మక్తల్ సీఐ రామ్ లాల్ వాహనాలకు రేడియం స్టిక్కర్స్ స్వతహాగా అందజేయడం జరిగింది. వాహనాలను రాత్రి సమయంలో రహదారిపై నిలపడం వల్ల వాహనాలు గమనించకుండా వెళ్లి వాటిని ఢీకొనడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి చనిపోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిఐ పేర్కొన్నారు. అలాగే రైతులు సాధ్యమైనంతవరకు ధాన్యాన్ని రోడ్లపై ఎండబెట్టరాదని కోరారు. ఈ కార్యక్రమంలో మక్తల్ పోలీసులు, ప్రజలు, వాహనదారులు పాల్గొన్నారు.పాల్గొన్నారు.

# హన్వాడ మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరిక

## - కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్




**పాలమూరు మేజర్ న్యూస్ :** హనువాడ మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం బీ ఆర్ఎస్ పార్టీ లో చేరారు. మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అమలుకు సాధ్యం కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదన్నారు. మాకు పరిపాలన తెలుసని అన్ని హామీలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చి ఇప్పుడు చేతులు దులుపుకుందని విమర్శించారు. ఏడాది గడిచిపోయిన రైతులకు రుణమాఫీ,రైతు బందు,రైతు భీమా ఇవ్వడం లేదని ఆరోపించారు. పండించిన పంట కొనడం లేదన్నారు. పెన్షన్ కూడా సమయానికి ఇవ్వనందున వృద్ధులు,మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.కల్యాణ లక్ష్మి రాకపోవడంతో పేదింట్లో ఆడపిల్లల పెండ్లిల్ల కు ఇబ్బందులు పడు తున్నారని చెప్పారు. గ్రామాల్లోకి వచ్చినప్పుడు ఎన్నికల హామీలు ఏం అయ్యాయని నిలదీయాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో తిరిగి బీ ఆర్ ఎస్ అధికారంలోకి రావడం ఖాయం అని,కెసిఆర్ ముఖ్యమంత్రిగా ప్రజలకు మంచి పాలనా అందిస్తారని ఆశ బావం వ్యక్తం చేశారు.కార్యక్రమం లో హన్వాడ మండల పార్టీ అధ్యక్షులు కరుణాకర్ గౌడ్, మాజీ జడ్పీటీసీ నరేందర్, సీనియర్ నాయకులు చెన్నయ్య, కొండా లక్ష్మయ్య, శ్రీనివాసులు, అనంత రెడ్డి, ఆన్వార్ పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతా ప్రజలకు సేవాభావంతో వైద్యం అందించాలి : ఎమ్మెల్యే మెగా రెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవా భావంతో వైద్యం అందించాలని వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు దంత వైద్యశాలను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రాలలో ఏర్పాటు చేసే ఇలాంటి వైద్యశాల వలన గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సేవా దృక్పథంతో వైద్యం అందించాలని ఆయన వైద్యులకు సూచించారు ఉన్నత చదువులు చదివి గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ముందుకు రావాలని కోరారు గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవ అందించేందుకు వచ్చిన వైద్య దంపతులకు ఎమ్మెల్యే అభినందించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండలాల ఇన్చార్జ్ సత్య శీలా రెడ్డి పట్టణ అధ్యక్షులు శివన్న ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ పెద్దమందడి మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి పెబ్బేరు మాజీ ఎంపీపీ కురుమూర్తి గంధం ఆంజనేయులు

# ఈదారి పూలదారి



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** ఈ దారి పూలదారి ఈ రోడ్డు మార్గంలో వెళ్లే వారికి రోడ్డుకు ఇరువైపులా పూసిన పూలు ప్రయాణికులకు నయనానందాన్ని, ఆహ్లాదాన్ని కలిగిస్తున్నాయి, మండల పరిధిలోని నవాబుపేట శివారి నుండి పల్లెగడ్డ ఆది బసవన్న దేవాలయం వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లకు పూసిన పూలు ఆ రోడ్డులో వెళ్తున్న వారికి పూల పందిరి వేసి,స్వాగతం పలుకుతున్నట్లు, ప్రయాణికులను కనువిందు చేస్తున్నాయి.

# రెడ్ క్రాస్ సేవలు అభినందనీయం

## - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి





**పాలమూరు మేజర్ న్యూస్ :** అత్యవసర పరిస్థితుల్లో, బాధ పడే వారికి సహాయం అందించడంలో ఇండియన్ రెడ్ క్రాస్‌సొసైటీ అందిస్తున్న సేవలు అభినందనీయం అని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు అంతర్జాతీయ రెడ్ క్రాస్ దినోత్సవం, ప్రపంచ తలసేమియా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్ అధ్యక్షతన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగిన యూత్ రెడ్ క్రాస్, జూనియర్ రెడ్ క్రాస్ స్వచ్ఛంద సేవకులు, తలసేమియా బాధితుల సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తలసేమియాకు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. నోబుల్ అవార్డు గ్రహీత జాన్ హెన్రీ డ్యూనా%శీ%ట్ గొప్ప ఆశయంతో స్థాపించిన రెడ్ క్రాస్ ప్రపంచ వ్యాప్తంగా నిస్వార్థంగా సేవలు అందిస్తూ ముందుకు సాగడం అభినందనీయం అన్నారు. యుద్ధ భూమిలో గాయ పడిన క్షతగాత్రులకు, ప్రకృతి వైపరీత్యాల్లో , కరోనా లాంటి క్లిష్ట పరిస్థితుల్లో ఇబ్బందుల్లో ఉన్న వారికి వైద్య, ఆరోగ్య సేవలను అందించడంలో రెడ్ క్రాస్ చురుకైన పాత్ర పోషించడం గర్వించ దగిన విషయమన్నారు. తలసేమియా బాధితులకు స్థానిక వైద్య సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు మాట్లాడుతూ జిల్లాలో రెడ్ క్రాస్ చేపట్టే సేవా కార్యక్రమాలకు సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్, వైస్ ఛైర్మన్ డాక్టర్ శామ్యూల్, కోశాధికారి జగపతి రావు, రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యులు లయన్ జి..రమణయ్య, జిల్లా సభ్యులు డాక్టర్ శశి కాంత్, తిరుపతి రెడ్డి, యూత్ రెడ్ క్రాస్, జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త లు బాబుల్ రెడ్డి, అశ్విని చంద్రశేఖర్, మేనేజర్ ఏ .నరసింహా, సిబ్బంది పాల్గొన్నారు.

# భూభారతి రెవెన్యూ సదస్సులు వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలి

## - ఏదుట్ల రెవెన్యూ సదస్సులో కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం గోపాలపేట మండలంలోని ఎదుట్ల గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సును కలెక్టర్ సందర్శించారు భూ సమస్య ఉన్న ప్రతి ఒక్కరూ రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను సూచించారు. రెవెన్యూ సదస్సులో సహాయక కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, భూ సమస్యలు ఉన్నవారు తగిన ఆధారాలు తీసుకువస్తే సహాయక కేంద్రంలో నమూనా ప్రొఫార్మా లో దరఖాస్తు పూరించి ఇస్తారని చెప్పారు. ప్రజలు తమ భూ సమస్యల పట్ల ఆందోళన పడాల్సిన అవసరం లేదని, భూ భారతి ద్వారా ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించే ప్రయత్నం చేయాలని, సక్సెషన్ కు సంబంధించి వెంటనే నోటీస్ లు జారీ చెయ్యాలని సూచించారు. ఎదుట్ల గ్రామంలో ఈ రోజు 28 దరఖాస్తులు వచ్చాయి. పైలెట్ ప్రాజెక్టుగా గోపాలపేట మండలాన్ని ఎంపిక చేసుకుని రెవెన్యూ మే , 5వ తేది నుండి మండలంలోని ఆయా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించగా నేటి వరకు 322 దరఖాస్తులు రావడం జరిగింది. ఆర్డీవో సుబ్రహ్మణ్యం, గోపాల్పేట తహాసిల్దార్ పాండు, ఇతర రెవెన్యూ సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# అంధుల ఆశ్రమ పాఠశాల, కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

## - ప్రిన్సిపాల్ ఒ. రాములు

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులు , వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్స్ వ్యక్తుల సాధికారత శాఖ అద్వర్యంలో నడపబడుతున్న ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాల , కళాశాల లో 2025-26 సం,, నకు గాను 1 వ తరగతి నుండి ఇంటర్ మిడియట్ వరకు అడ్మిషన్లు జరుగుచున్నవని అంధుల ఆశ్రమపాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ ఒ . రాములు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 6 సం.ల నుండి 14 సం . వరకు వయస్సు కలిగిన 40 శాతం అంధత్వము కలిగి సర్టిఫికెట్ ను కలిగిన అంధులైన విద్యార్థిని విద్యార్థులు వారి వారి వయస్సునబట్టి పాఠశాల కళాశాల వివిధ తరగతులలో చేరుటకు సీట్లు ఖాళీలు ఉన్నయాని అంధులైన విద్యార్థిని విద్యార్థులకు ఉచిత వసతి ఉచిత భోజనము ఒక్కొక్క విద్యార్థికి 4 జతల బట్టలు అన్నీ వసతులు ఉచితముగా కల్పించబడునని తెలియజేశారు. అడ్మిషన్లులకు గాను మహబూబ్ నగర్ లో ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాల / కళాశాల ప్రిన్సిపాల్ పిల్లలమర్రి రోడ్ నందు స్వయంగా గాని ,%శ్రీ% ఫోన్ నెంబర్ 9618243794 ద్వారాగాని సంప్రదించవలసిందిగా సూచించారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
జడ్చర్ల రూరల్, హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ, అలంపూర్
నారాయణపేట జిల్లా : ఊట్కూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, తిమ్మాజిపేట
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757